# శరత్ చెప్పిన కథలు

తెనిగింపు. సాంబశివరావ్ బొంటేష్



## అయ్యో! నా చెప్పుజోడు!

ఆ రోజుల్లో శరత్ బాబు కలకత్తాలోనే వుంటూండేవాడు. యతీన్ దాసు రోడ్డులో వుండే చిత్రకారుడు సతీశ్ సింహుడి యింట్లో ప్రతీ ఆదివారం సాయంకాలం అనుకున్న టయిముకల్లా అందరూ కలుసుకునేవాళ్లు. ఈ సమావేశాన్ని "రసచక్రం" గోష్ఠి అంటూ పిలిచేవాళ్లు. శరత్ బాబు తాలూకు ఇల్లుకూడా ఆదరిదాపుల్లోనే వుంది. అందువల్ల అప్పుడప్పుడాయన తరచుగా ఆగోష్ఠిలో పాల్గొంటూండేవాడు.

ఆవేళ "రసచక్రం" తాలూకు ప్రత్యేక సమావేశం విందుభోజనాల బందోబస్తు కూడా జరిగింది. కులాసాగా-దిలాసాగా విలాసాలతో ఆవేళ సభ్యులంతా కాలం గడిపేందుకన్ని యేర్పాట్లూ జరిగినై. ఈ సమావేశానికి పైవాళ్లుకూడా కొంతమంది ఆహ్వానించబడ్డారు. శరచ్చంద్రుడు కూడా హాజరయ్యాడు. అప్పుడే మరోకాయన వచ్చారు నటవిహారీముఖోపాధ్యాయ, ఆయన లోపల అడుగు పెట్టూండగానే, "ఏంటండీ మీ యేర్పాటు! బయటచూస్తే ఇంతమంది జోళ్లు పడున్నాయి రాదారీ పక్కనియిల్లు-ఏతలమాసినవాడేదా తప్పి జారి కంటికి ఎదరుగా వుండే జోడేదయినా కాజేసి, చక్కా యెత్తుకుపోవడంటే మన గతేంకావాలి?- అందుకని బయట గుమ్మంముందు రెవడో బంట్రోతు నొకణ్ని కూచోబెట్టేసరి!" అన్నారు ముఖం కొస్త చిట్లిస్తూ.

వెంటనే శరత్ బాబు అందుకుని, "అవునండోయ్, అదీనిజమే ఆ బంట్రోతును ఇప్పుడే యీతరుణంలోనే యిక్కడ కాపలా వుంచడం మంచిది" అంటూ ఆయన చెప్పిందానికి ముక్తాయింపు వాయించాడు.

అతర్వాత మరి కొంతసేపటిదాకా అన్య విషయాలపైని యేవేవో చర్చలు కొనసాగాయి. నటవిహారీ లేచి శరత్ బాబువద్దకు వచ్చి, "శరత్ దా, సభ ఆరంభమయ్యేందుకింకా కొంతసేపు పట్టేలావుంది. అంతవరకూ మీకథే యేదయినా చెప్పండి వింటాం" అన్నాడు.

"అయితే యేకథ చెప్పమంటారు చెప్పండి" ఎదురుప్రశ్న వెంటనే వేశాడు శరత్ బాబు.

"మీచిత్తం వచ్చింది"

"అలాగా! అయితే మీరింట్లో అడుగుపెడుతూనే ఓఅపశకునంమాటన్నారు జ్ఞాపకముందా? జోడు దొంగతనం సంగతి. అదే కథ చెప్తా వినండి" అంటూ శరత్ బాబు కథ నిలా ఆరంభించాడు:

"అప్పట్లో నేను శివపురంలో వుంటూండేవాణ్ని. ఓనాడక్కడి మనోమోహన్ థియేటరుకి సినిమాచూడాలని వెళ్లాను. ఆవేళ వేస్తున్న చిత్రం నేనురాసిన "అంధేరేఆలో" కథ ఆధారంతో తయారైన ఫిల్ము. నన్ను చూడగానే ఆ సినిమా థియేటరు యజమాని ఖుద్దున్న వొచ్చి నన్ను ప్రశంసాపరంపరలతో ఆకాశం పైకెత్తేయటం మొదలెట్టాడు. "బాక్స్" సీట్లో దిండూగిండూ అంతాపరిచి నేను కూచునేందుకొక్క వలసిన జాగ్రత్తలన్నీ తీసుకున్నాడు. నాకు సినిమాహాల్లో కూచున్నట్టు లేదంటే నమ్మండి. ఏదో మాయింట్లో మంచంమీద కోరగిల బాగా వాలి వున్నంది అంత హాయిగావుండాసీటు. రెండు కాళ్ళూ పైని పెట్టి విశ్రాంతిగా కూచుని సినిమా చూశాను.

కాని ఆట ఇక పూర్తయిపోతుందనగా, చూసుకునేసరికి, దానిల్లు బంగారంకాను, నా చెప్పుజోడొకటి కనిపించలేదు. అంతకు రెణ్ణాళ్ళక్రితమే డిజైను బావుందిగదా అని యెంచుకుని, యెంచుకుని కోరి కోరి దాన్ని కొనుక్కున్నాను. అందువల్ల అది కాస్త కనిపించకపోయేసరికి నా ప్రాణం కొంగిపోయినంత పనయింది. మనసంతో చివుక్కుమంది.

సినిమాహాలు యజమాని కోగట్టా శేఠ్ నాకే గబగబా ఒక్కదౌడులో వడిగత్తు వచ్చి, మనుష్షుల్ని పిలిచి ఆ హాలంతట్నా కలయ వెదికించాడు. కాని అదసలు అక్కడుంటేగా కనిపించడానికి! ఏ మహానుభావుడో అదివరకే యెప్పుడో దాన్ని [illegible] కట్టుకున్నాడు. కాని ఒక్కజోడు తీసుకెళ్లి యేంచేసుకుంటాడు వాడికోంద! ఇది అక్కడున్న వాళ్లందరికీ ఆశ్చర్యమనిపించింది.

సినిమాహాలు యజమాని పాపం సిగ్గుతో కలికిపోయినట్టున్న మొహంతో నాదగ్గరకొచ్చి, "పోన్లెండి బాబూ, జరిగిన జోడు పోతేపోయింది-ఇంతకన్న మంచిజోడిప్పుడే కొని తెప్పిస్తానుండండి" అన్నాడు.

"అబ్బే-మీదగ్గర వుచ్చుకోవడమేం బావుంటుందండీ?" అన్నాను.

"అదేమిటండీ అలా అంటారు! మీజోడు మాహాల్లో వుంటూండగా పోయింది, గాబట్టి కొత్తది కొనివ్వడం డ్యూటీ మాది. ఇందుకభ్యంతర పెట్టకండి" అన్నాడాయన.

ఊఁహూ, వీల్లేదండి. జోడు కొట్టేసినవాడెవడో దొంగ వెధవ. అలాంటిది నాకీ శిక్ష మీరనుభవిస్తామంటారేమిటి?- నేనొప్పుకోను సుమండీ మరో ఆ-అన్నట్టు మిగిలిపోయిన రెండోజోడు నేనే పట్టుకెళ్తాను-

ఇది విని అక్కడున్న వాళ్ళంతా నిర్ఘాంతపోయి—"శరత్ దా, ఈ ఒక్కజోడూ పట్టుకెళ్ళి యేంచేసుకుంటారు? ఇదేం పనికొస్తుందా, పోదా!" అంటూ పెదిమలు విరిచారు.

"అబ్బే—అదికాదు. పోయిన జోడు కాజేసిన పెద్దమనిషెవడో యిక్కడే ఎక్కడో వుంటాడు. ఆ ఒక్కజోడూ వాడిక్కూడా ఎందుకూ పనికిరాదు. అంగ కని నేను మిగతా జోడుకూడా ఇంకెందుకని ఎప్పుడు పారేసి పోతానా, ఎప్పుడు దాన్ని కూడా కాజేద్దామా అని ఎదురుచూస్తూ వుంటాడు. కాని నేనంత మీదుమీదుగా వాడి కందనిస్తానా? దార్లో ఏ గంగానదిలోనో పారేసి మరీ పోతాను" అన్నాను.

నా మాట లాలకించి అక్కడున్న వాళ్లంతా పక్కున నవ్వారు. కాని నేను మాత్రం జామర్లా అనుకోకుండా ఆ మిగిలిపోయిన రెండోజోడు నా చంకలో పెట్టుకొని చక్కాపోయాను. దార్లో దాన్ని గంగానదిలో పడేసి మరీ ఇంటికెళ్లాను. అప్పటి గాని నా జోడు దొంగతనం చేసినవాడిమీద కసితీరలేదు.

ఆ మర్నాడుదయం, నేను పక్కమీద నుంచి అప్పుడే లేచి హాల్లో కూచుని టీ తాగుతున్నాను. అంతలో ఎవరో ఆసా-




రెమి హాస్యనాటకం — ప్రతి శుక్రవారం రేడియో సిలోన్ — 41 72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.



**PAKCO** పాక్రో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ఆయిల్ ఇంజనులు

— ప్రత్యేక లక్షణములు —

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఫాస్ట్-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు

Grams "LAMP" **K. S. SHIVJI & CO.** (Estd 1903)

Phone 3617 పోస్టు బాక్సు నెం 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1


# శరత్ చెప్పిన కథ

వొచ్చి "శరత్ బాబుగారిల్లు ఇదేనాండీ"? అంటూ అడిగాడు.

"ఆ — నేనే శరత్‌ని" అన్నాను.

అతగాడు వెంటనే నాకు నమస్కరించి, నా చేతికో వుత్తరం అందించాడు. ఆ వుత్తరాన్ని సినీమాహాలు యజమాని పంపించాడు. దాంట్లో ఇలా వుంది

"పోయిన రాత్రి హాల్లో మీ జోడొకటి కనిపించలేదు అందుకని నేనుపడ్డ అవమానం అంతా ఇంతా అని చెప్పలేను. రాత్రంతా కంటిమీద కునుకులేదంటే నమ్మండి. తెల్లవారడంతోనే థియేటరుకి పరుగెత్తుకెళ్లి కళ్లు గ్యాస్‌లైట్లు చేసుకుని హాలంతా మళ్లీ కలయవెదికాను మీ జోడు మీరు కూర్చున్న సోఫాకి కొంత దూరంలో పడుంది. దాన్ని భద్రంగా ఈ ఆసామీచేత పంపిస్తున్నాను మీ జోడు మా సినీమాహాల్లో పోయిందనే అపఖ్యాతి మాకు తప్పింది అది మాకు కొంత సంతృప్తి కలిగించింది. లేకిమ్మా జోడను మీరు గంగానదిలో పారేయలేదనే అనుకుంటాను"

వుత్తరం చదవడం పూర్తికాగానే అతగాడా దిక్కుమాలిన జోడుని నాకందించాడు. దాన్ని చూసేసరికి నా వొళ్లంతా మండుతూ, తేళ్ళూ పాకినట్టయింది. నా తెలివి తెల్లారినట్టే అయింది రాత్రి కొంత నిదానించి, ఆ జోడు గంగానదిలో పారేయకుండా వుంటే ఇప్పుడెంతో పనికొచ్చేది గదా అయినా ఇప్పుడదంతా ఆలోచించి ప్రయోజన మేమిటి?

దాన్ని మళ్ళీ ఆ మనిషికే ఇచ్చేస్తూ, "యిదుగో అబ్బాయ్, ఇప్పుడీ జోడు నాకెందుకూ పనికిరాదు నిన్న రాత్రి సినీమాహాలు దగ్గర్నుంచి ఇంటికొచ్చేప్పుడు దీని జత జోడుని గంగలోకి విసిరేశాను నువ్వెళ్ళేటప్పుడు దీన్నికూడా దాంట్లోనే పారేసిపో, నీకు పుణ్యముంటుంది" అన్నాను విసుక్కుంటూ అర్జున విషాదయోగాన్ని అనుభవిస్తూ."

ఒకరు "మా అమ్మాయి సంగీతం మా యింటి భాగ్యం అనుకోండి"

ఇంకొకరు "అదెలా?"

"దాంతోనే గదండీ మరి ఇరుగుపొరుగు వాళ్లు కొంపలు తెగనమ్మింది, తక్కువలో నేను కొన్నదీను.."